## దేవునియెడల మరియు ప్రభువైన యేసుక్రీస్తుయెడల నా ప్రేమ

1. నేను నా పూర్ణ హృదయముతోను, నా పూర్ణ ఆత్మతోను, పూర్ణ వివేకముతోను, నా పూర్ణ బలముతోను, నా దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన మొదటి ఆజ్ఞ. ఇందు సమస్తము ఇమిడి యున్నది. (మార్కు 12:30).

2. దేవుని సేవయే నా జీవితములో ప్రధానమైనది. దానిని మించినది మరి ఏదియు లేదు. (మత్తయి 6:33).

3. దేవుని యొక్క పని నమ్మకముతో ఎంత కష్టమైనప్పటికిని చేయుటకు నా యొక్క యెడతెగని కోరికయై యుండవలెను. (మత్తయి 24:45-47; అపొస్తు. 20:28).

4. అవిధేయులను, అవిశ్వాసులను సమూల నాశనము చేయు వానికి నేను భయపడెదను. (2థెస్స 1:7-9; మత్తయి 10:28; 25:30).

## సహోదరులతో (సంఘము) నా ఆరాధన

5. ప్రతి వారము రొట్టె విరచుటలో (సంస్కారము) యేసు ప్రభువును జ్ఞాపకము చేసికొనుట యందు నేను నమ్మకముగా యుండవలెను. నిజమైన బలహీనత తప్ప మరేదియు నన్ను ఈ ఆరాధన నుండి దూర పర్చకూడదు. (మత్తయి 26:26,28; 1కొరింథీ11:23-26; అపొస్తు 2:42; 20:7).

6. నేను ఆరాధనకు త్వరగా వెళ్ళి, ఆరాధన సక్రమ కాలములో జరుగుటకు ఏర్పాట్లు చేయవలెను. అశ్రద్ధ క్రీస్తును అగౌరవ పరచుటయే. (రోమా 12:11; 1కొరింథీ 14:40).

7. నా సహోదరి, సహోదరులను, శ్రద్ధతోను స్నేహ భావముతోను, ఉల్లాసకరమైన, కుశల ప్రశ్నలతో నేను కలుసుకొనవలెను. (యోహాను 13:34; రోమా 12:10; ఎఫెసీ 5:2; కొలస్స3:14; 1థెస్స 4:9).

8. ప్రతి ఆరాధనలో ఏకాగ్రత కలిగి, మెలకువ మనస్సుతో, చెప్పబడిన మరియు జరుగుచున్న విషయములను నేను గమనించవలెను. (1కొరింథీ 10:31; 1కొరింథీ 11:29).

9. ఒకవేళ సంఘము యెదుట ప్రార్థించుటకు ఆహ్వానింపబడిన యెడల, నేను వినయముగా అందరికి అర్థమగు భాషలో ప్రార్థించవలెను. (ఎఫెసీ 6:18; ఫిలిప్పీ 4:6; కొలస్సి 4:2; ప్రసంగి 5:2).

10. సంఘమునకు ధారాళముగా ఇచ్చు చందాను, నేను ప్రభువునకే ఇచ్చుచున్నాను. 2కొరింథీ 8:12-15; 9:6-7).

11. సంఘ పరిచర్యకై నా సర్వశక్తి నుపయోగించవలెను. (1తిమోతి 4:12-16; 2తిమోతి 2:15).

## నా స్వసిద్ధమైన ఆరాధన

12. కనీసం ప్రతి ఉదయము, రాత్రి, నా స్వంతగా ప్రార్థించవలెను. (లూకా 18:1; మత్తయి 7:7; మత్తయి 6:9-13).

13. సామాన్య విషయానికైనను నేను దేవునికి వందనములు చెల్లించవలెను. మరియు ప్రతి భోజన సమయమందు చిన్న ప్రార్థన చేయవలెను. (ఎఫెసీ. 5:20; కొలస్సీ 3:15-17; 1థెస్స 5:18; హెబ్రీ 13:15).

14. అర్థయుక్తముగా నేను ప్రతిదినము బైబిల్ వాక్యమును చదువవలెను. మరియు అనుగ్రహించిన వాక్యము కొరకై దేవునికి వందనములు చెల్లించి, వాక్యమును సంపూర్ణముగా అర్థము చేసికొనుటకు తన సహాయమును అడగవలెను. (యోహాను 5:39; అపొస్తు 17:11; 20:32).

15. వాక్యమును కంఠతగా నేర్చుకొనుట ద్వార, నేను నా దిన చర్యలోను మాటలలోను దేవున్ని గూర్చి నా స్వంత సాక్ష్యమియ్యగలను. (1పేతురు 3:15; కొలస్సీ 4:6).

16. దేవుడు చూపు చున్న అనంతమైన కృపకు నేను ఎంత అనర్హుడనో గ్రహించి, నేను ఎల్లప్పుడు ఇతరుల యెడల, వారు అనర్హులైనప్పటికిని కనికరము కలిగియుండుటకు ప్రయత్నించెదను. (మత్తయి 5:44-48).

17. మంచి సమరయుని జ్ఞాపకము చేసుకొంటు నేను ఎల్లప్పుడు అవసరము కలవారికి సహాయమును చేయవలెను. (లూకా 10:30-37; 1యోహాను 3:17; యాకోబు 2:15,16).

18. ముఖ్యముగా రోగులను, ముసలివారిని, తండ్రిలేనివారిని, విదవారాండ్రను నాకు చేతనైనంత ప్రేమతో సంఘములోని వారిని గమనించవలెను. (రోమా 12:13; 2కొరింథీ 9:6-8; హెబ్రీ 13:16).

19. లెక్క చీటిలను ఎల్లప్పుడు సకాలములో కట్టెదను. (రోమా 13:8).

20. నాస్వంత వస్తువులు ఎవరైన తీసుకొన్న యెడల లేక దొంగిలించిన యెడల, అవి తిరిగి ఇవ్వమని వారిని నేను బలవంత పెట్టప్రయత్నించను. (లూకా 6:35).

21. చిన్న విషయములలోగాని పెద్ద విషయములలోగాని ఎవరైన నావిరోధులుగా మారిన యెడల వారికొరకు నేను ప్రార్థించవలెను. వారు చెడ్డగా నా యెడల ప్రవర్తించినను వారి పట్ల నా మంచి పనుల ద్వార ప్రత్యుత్తర మీయవలెను. (లూకా 23:34; మత్తయి 5:44; 1కొరింథీ 4:12,13; 1పేతురు 3:9; రోమా 12:21).

22. నా దేవుని యొక్క ఉదాహరణ నన్ను ప్రేరేపణలనుండి-లేక బలత్కారము చేయుటనుండి నిషేధించును. (మత్తయి 5:39; 26:52; రోమా 12:17-19).

23. చాల కోపము వచ్చి నప్పటికిని ఎల్లప్పుడు నేను నెమ్మదిగా ఉండవలెను. కఠినమైన మోటు భాషను ఉపయోగించకుండ తప్పించుకొనెదను. (1పేతురు 3:8.9; హెబ్రీ 12:14).

24. నా అనుదిన చర్యలు నమ్మకమైనవి గాను, న్యాయముగా నుండవలెను. లోకరీతి అన్యాయమైన వ్యాపారములలో నేను ఎటువంటి పాలు పంపులు కలిగియుండను. (రోమా 12:17).

25. అన్ని విషయములలో నాకు ఇతరులు ఏరీతిగా చేయవలెనని నేను కోరెదనో ఆ రీతిగా నేను ఇతరులకు చేసెదను. (మత్తయి 7:12).
దేవునిని గూర్చి నా స్వంత సాక్ష్యమియ్యగలను. (1పేతురు 3:15; కొలస్సీ 4:6).

## నా సహోదరి సహోదరులయెడల నా యొక్క ప్రత్యేక కర్తవ్యము

26. నేను ఎల్లప్పుడు ఇతరులలో ఉత్తమ క్రియలను చూచుటకు ప్రయత్నించవలెను. గాని, చెడ్డ క్రియలను కాదు (మత్తయి 7:12; లూకా 6:41; 1కొరింథీ 13:4,5).

27. నేను త్వరగా కోపమును తెచ్చుకొనను. దేవుడు నన్ను ఎన్నిసార్లు క్షమించుచున్నాడో జ్ఞాపకమునకు తెచ్చుకొనెదను. (మత్తయి 5:23,24; కొలస్సీ 3:12-14).

28. గద్దింపును వినయముతోను, ఓపికతోను నేను అంగీకరింతును. (హెబ్రీ 13:22; 12:1-11; 2కొరింథీ 7:8-11).

29. పూర్ణ హృదయముతోనా యెడల తప్పిదము చేసిన వారిని క్షమించుటకు ఎల్లప్పుడు నేను సిద్ధముగా నుండవలెను. అట్లుచేయని యెడల దేవుడు నన్నును క్షమించడు. (మత్తయి 18:21,22,35; ఎఫెసీ 4:31-32).

30. పోట్లాడుట, శపించుట నా క్రైస్తవ జీవితములో ఎట్టి భాగము లేదు. లోక రీతిగా నుండు వారు ఆ పనులు చేయుదురు. (తీతు 3:2; 2తిమోతి 2:24).

31. బలహీనతగా నున్న క్రీస్తు నందలి సహోదరులు మరియు పిల్లలు నా క్రియల ద్వారా, మాటల ద్వార దారి తప్పకుండునట్లు నేను జాగ్రత్తగా నుండెదను. (రోమా 14:13-21; 1కొరింథీ 8:13; మత్తయి 18:6).

## ఇంటివారితోను, స్నేహితులతో నా సంబంధము

32. నేను ఎవరితో సహవాసము చేయుదునో గమనించవలెను. కొంత మంది స్నేహితులు దేవునితో నడచుటకు నాకు సహాయము చేయుదురు మరి కొందరు నన్ను అడ్డగింతురు. (1కొరింథీ 15:3; 5:6; ఫిలిప్పీ 4:8).

33. సహోదరి, సహోదరుల సహవాసమును కోరవలెను మరియు సంఘములో స్నేహితులను ఎంచుకొనవలెను. (1పేతురు 4:3-5; ఎఫెసీ 5:6-8; అపొస్తు. 2:42; హెబ్రీ 10:24-25)

34. కామ క్రోధములు, లోక రీత్యా సహజములని తలంచరాదు. అవి దేవునికి విరోధములు. శరీరము దేవుని మందిరముగా భావించి నన్ను శోధించు వారికి వాటితో నాకు పనిలేదని చెప్పవలెను. (1కొరింథీ5:9-11; 1కొరింథీ 6:13,18,19; ఎఫెసీ 5:3; 1థెస్స 4:3; మత్తయి 5:28).

35. నేను అవివాహినైన యెడల, దేవుని యందు భక్తి, దైవత్వము ఆయన సన్నిధానమునందే వివాహము చేసుకొనవలెనని క్రీస్తు ద్వారా హెచ్చరించుచున్నాను. దేవుని యందు విశ్వాసము లేని భాగస్వామిని జీవితాంతముండుటకు బంధమువేసిన అది బుద్ధిలేనితనము. (1కొరింథీ 7:39; 2కొరింథీ 6:14).

36. ఒకవేళ నేను భర్తనైన యెడల, నేను నా భార్య యెడల కరుణతోను, కనికరముతోను అన్ని విషయములలో తనకు తోడ్పడవలెను. క్రీస్తు సంఘము కొరకు తన్నుతాను ఎలాగు అర్పించుకొనెనో ఆ రీతిగా నుండెదను. (ఎఫెసీ 5:25; కొలస్సి 3:19; 1పేతురు 3:7).

37. సంఘము ఏరీతిగా క్రీస్తు యెడల నమ్మకముగా వినయముగా నుండునో అట్లే నేను భార్యనైన యెడల నా భర్తను ఇంటి పెద్దగా గుర్తించి నమ్మకముగాను వినయముగానుండవలెను. (ఎఫెసీ 5:22-24; కొలస్సి 3:18; 1పేతురు 3:1).

38. విడాకుల విషయము అసలు తలంచకూడనిది. దేవుడు జత చేర్చిన దానిని, మనుష్యుడు వేరుచేయరాదు. (మత్తయి 19:4-6; 1కొరింథీ 7:10-11).

39. నేను తల్లినికాని, తండ్రినికాని అయిన యెడల, నేను పిల్లలను సరియైన మార్గములో నడిపించుటకు, బైబిల్ గ్రంథము గూర్చి వారికి వివరించుటలోను ఎన్నటికిని వెనుదీయను. పిల్లలు ఇంటి దగ్గర ఎట్లు పెంచబడుదురో, వారికి కోపము లేక బాధ కలిగించకుండునట్లు జాగ్రత్తపడవలెను. (ఎఫెస్సి 6;4; కొలస్సి 3:21).

40. కూతురు లేక కొడుకుగా నేను, నా తల్లిదండ్రుల యెడల వారు దేవుని యందున్నను లేకపోయినను ఒకవేళ వారు దేవునికి వ్యతిరేకముగా ఏదైన చేయమని చెప్పినప్పుడు తప్ప వారికి విధేయతగా నుండవలెను. వారికి తగిన మర్యాదనిచ్చి వారికి తిరుగు జవాబు నియ్యను. (ఎఫెసీ 6:12; కొలస్సి 3:20).

## నా అనుదిన వృత్తి

41. నేను అధికారినైన యెడల, నా క్రింది పనివారిపట్ల కరుణతోను, న్యాయముగాను మంచిగా మెలిగెదను. (కొలస్సి4:1; ఎఫెసీ 6:9).

42. నేను వేరే వారి క్రింద పని చేయుచున్న యెడల నమ్మకముగాను మరియు కష్టపడి నా పని చేయువలయును. యజమానుడు నా పనికి తగ్గ జీతము నియ్యకపోయినను నేను అదే రీతిగా కష్టపడి నమ్మకముగా పనిచేసెదను. (కొలస్సి 3:22-25; ఎఫెస్సి 6:5).

43. నా అధికారి ఆస్తిపై నేను స్వంత పెత్తనము చెలాయించను. అధికారి సెలవులేకుండ చిన్న వస్తువునైనను ముట్టను. (తీతు2:9,10; కొలస్సి 3:22-25).

### సంఘ జీవితము పట్ల నా నియమములు

44. సంఘములో నేను అందరికన్న మంచి ఉదాహరణగా నుండవలెను. (1కొరింథీ 11:1; ఫిలిప్పి 3:17; హెబ్రీ 13:7).

45. వాక్యము బోధించుటలో నేను ఎల్లప్పుడు అన్ని విధములుగా సహాయము చేయవలెను. మరి ముఖ్యముగా ప్రార్థనా కూటములను ప్రోత్సహించవలెను. నాకు దొరికిన ప్రతి తరుణములో ఇతరులతో మంచిగా నా విశ్వాసమును గూర్చి మాట్లాడి అది నాకు ఎంత ప్రాణప్రదమో చెప్పవలెను. (లూకా 12:8; మార్కు 8:38; 2తిమోతి1:8).

46. అబద్ధ ప్రవక్తలను గూర్చి, నాకు వచ్చు శ్రమ (పరీక్ష)లను గూర్చి వాక్యము ద్వార చెప్పబడిన రీతిగా నేను జాగ్రత్తగా నుండుట అవసరము. (1థెస్స5:21; 2పేతురు 2:1; మత్తయి 24:24).

47. సణుగుడు, ఫిర్యాదు చేయుట హానికరము. ఒకవేళ ఏదైన తప్పు జరిగిన యెడల అది అలక్ష్యము చేయరానిదైన యెడల, దానికి సంబంధించిన వ్యక్తితో మాట్లాడవలెను. ఆ వ్యక్తి ఏమి వినిపించుకొనని యెడల తిరిగి బుద్ధి చెప్పు వానితో వెళ్ళి మాట్లాడవలెను. అప్పటికి కూడ వినని యెడల ఆ విషయము సంఘము యెదుట నుంచవలెను. (ఫిలిప్పీ 2:14,15; మత్తయి 18:15-17).

48. నా మనస్సులో ఎవరి యెడలనైన కోపమున్నగాని, మనస్సు కష్టమున్న గాని, అది ప్రభు సంస్కారము తీసికొనుటకు అడ్డురాకూడదు. దానికి బదులు ఆ అడ్డు తొలగించమని దేవుని వేడుకొనవలెను. (1కొరింథీ 4:5; యాకోబు 3:14,15; 1యోహాను 4:20,21).

49. నేను ఏదైన తప్పు చేసిన యెడల దానిని ఒప్పుకొని వెంటనే క్షమాపణ కోరెదను. (యాకోబు 5:16; కీర్తన 32:5).

50. దేవుని యందు మనమంతా ఒక్క కుటుంబము కనుక సంఘములో ఎట్టి పోట్లాటలుండరాదు. మనస్సాయాసముగా నుండుట కూడ తప్పుగా నెంచబడును. (ఎఫెసీ 4:29,31-32; కొలస్సి 4:6; తీతు 2:7,8).

51. క్రీస్తు విభాగించబడెనా? కనుక సంఘములో తెగలు, వేరు గుంపులు ఏర్పడకుండునట్లు నేను సహాయపడెదను. (1కొరింథీ 1:12,13; 3:3,4; ఫిలిప్పీ 2:1-3).

52. దేవుని యందు కుల,మత బేధములు లేవు. అవి దేవునికి ఇష్టమైనవి కాదు. (గలతీ 3:28; ప్రకటన 7:9; అపొస్తు 10:34,35; యాకోబు 2:8,9).

## లోకము నుండి నన్ను నేను మచ్చలేకుండా ఉంచుకొనుట

53. సినిమాలు, పత్రికలు, పుస్తకాలు మరియు నీచపు మాటలు, చెడ్డ తలంపుల చేష్టలను ఎల్లప్పుడు మానుకొనెదను. (ఫిలిప్పి 4:8; ఎఫెస్సి 5:3-4; రోమా 1:28-32; 1పేతురు 2:11).

54. దేవుడు ప్రతి యొక్కరి మాట వినును కనుక నేను మాటాడునపుడు చెడ్డ మాటలు, భూతులు వాడకూడదు. (ఎఫెసీ 4:29; కొలస్సి 3:8; మత్తయి 5:37; మత్తయి 12:36).

55. వ్యర్థముగా మాట్లాడుట, నీచముగా అపవాదములు వేయుట, దుర్మార్గము కనుక వాటిని ఎల్లప్పుడు తప్పించుకొనవలెను. (తీతు 3:2; ఎఫెసీ 4:31,32).

56. అపనమ్మకము, మోసము చిన్న విషయములలో కూడ చేయరాదు. అది తప్పు, కనుక నా జీవితములో నుండి తీసివేసెదను. (తీతు 1:10; 1పేతురు 2:1,21-22; అపొస్తు 5:1-11; ప్రకటన 22:15).

57. నేను ఎవ్వరిని న్యాయస్థానమునకు ఎక్కించకూడదు అది లోకరీతి, ఓపికతో దానిని అనుభవించుటయే దేవుని మార్గము. (1కొరింథీ 1:7; మత్తయి 5:38-42).

58. దేవుని ననుసరించు వానిగా లోకరీతి ఎన్నికలలో గాని, రాజ్య శాస్త్రములలోగాని పాలుపొందను. రాజకీయములనగా మనుష్యులపై నమ్మకము. మరి నా నమ్మకము దేవుని మీదను అతని రాజ్యము మీద నుండవలెను. (1కొరింథీ

6:14-18; 1పేతురు 2:11,12; 1యోహాను 1:6; 2:15; యోహాను 18:36).

59. క్రీస్తునందు విశ్వాసముంచిన యెడల ఆయన నిర్బంధించిన రీతి మనుష్యులతో సఖ్యముగా నుండవలెను. కనుక నేను యుద్ధరంగములో గాని సైన్యములోగాని, పోలీసు దళములోగాని చేరరాదు. (మత్తయి 26:52; యోహాను 18:36).

60. క్రీస్తును వెంబడించు వానిగా నేను లోకరీతిగా నడుచు సహోదరులతో గాని మరి ఎట్టి సమూహములతో గాని సహవాసము చేయరాదు. ఎందుకనగా మనకు వేరే గొప్ప సహవాసము ఈ లోకములో లేనిది మనము కలిగి యున్నాము. (1కొరింథీ 19:20,21; 2కొరింథీ 6:14,15; 1యోహాను 1:3).

61. నేను లోకాశలకు లొంగకుండ, వాటి వలన కలుగు చెడ్డ ఫలముల నుండి కాపుదల నుంచుకొనవలెను. అవి దేవునితో నా సహవాసములో కాని, సంఘపరిచర్యలోకాని నాకు అడ్డుగా నిలువకూడదు. (1తిమోతి6:10;2తిమోతి 3:1,2).

62. మద్యపానము తప్పు అది నిషేధించబడినది. దేవుని విషయములను గూర్చి తలంచుటకు నా మెదడు తేటగా నుండవలెను కాని మద్యముచేత నింపబడి, గందర గోళమైన మనస్సుతో ఆలోచించకూడదు. (రోమా 13:13,14; 1థెస్స 5:6,7; ఎఫెసీ 5:18).

63. నేను నా దేశము యొక్క శాసనములను నిరాటంకముగా కడు జాగ్రత్తతో చిన్న విషయములలో గాని, పెద్ద విషయములలో గాని పాటించవలెను. క్రీస్తుకు విరుద్ధముగా ఈ శాసనములు నన్ను నిర్బంధించిన యెడల అప్పుడు నేను ఆజ్ఞలను మీరుట తప్పుకాదు. (రోమా 13:1-7; 1పేతురు 2:13,14; తీతు 3:1).

## దేవుని యెదుట నా జీవితమును పరిశుద్ధపరచుకొనుట

64. నేను ఎల్లప్పుడు ఈ శరీరేచ్ఛలను జయించుటకై పోరాడవలెను. ఇట్టి పోరాటములో నా యెదుట వారిని చూచి, వారి క్రియలను బట్టి నిరాశ చెందకూడదు. (గలతీ 5:16-24; 2తిమోతి 2:22; యాకోబు 1:3,4).

65. త్వరగా కోపమునకు చోటిచ్చుట తప్పు. అట్టిది నాలో ఉన్న యెడల నేను ఎడతెగక దానిని కట్టుబాటులో నుంచుటకు పోరాడవలెను. (యాకోబు 1:19,20; సామెతలు 16:32; 19:11).

66. ఎల్లప్పుడు సత్యమును పలుకవలెను. అబద్ధములాడుట గొప్ప పాపము. సర్పము ఏదేనులో పలికిన అబద్ధమునకు ప్రతిఫలము ఇంకను మనతో నున్నది. (ఎఫెసీ 4:25; కొలస్సి 3:9; అపొస్తు 5:1-11; ప్రకటన 22:5).

67. చేయు ప్రతి పని, మాటాడు ప్రతిమాట నేను యేసు శిష్యుడనని నిరూపించవలెను. మరియు నేను ఎల్లప్పుడు జాగ్రత్తగా ఆయనను నిరాకరించకుండ కాపుదలగా నుండవలెను. (లూకా 12:8; మార్కు 8:38; 2తిమోతి 1:8).

68. నా కంటే హెచ్చు స్థితిలో నున్న వారిని చూచి నేను అసూయ పడకూడదు. (లూకా 12:15; మత్తయి 6:19; హెబ్రీ 13:15).

69. నా జీవితములో తండ్రి యొక్క అధికారమును దైవ కటాక్షమును "దేవుని చిత్తమైతే" "ప్రభువు చిత్తానుసారము" "దేవుని దయవలన" అను పదములు వాడుట ద్వార సమ్మతించవలెను. (యాకోబు 4:14,15; సామెతలు 3:6).

70. యేసు ప్రభువును ఎల్లప్పుడు నా మనస్సున నుంచుకొనవలెను. మరి ముఖ్యముగా కష్టముల నెదుర్కొనునప్పుడు నన్ను నేను "యేసు ప్రభు ఏమి

చేయును?'' అని ప్రశ్నించుకొనవలెను. (1పేతురు2:21-23;యోహాను 13:15).

71. ప్రతి యొక్క పనిలో పరిశుద్ధతకు, మరియు పవిత్రతకు గురి పెట్టు కొనవలెను దాని ద్వార పరిమందలి సర్వాధికారిని తృప్తిపరచెదను. (రోమా 6:19,22; 1యోహాను 3:3; హెబ్రీ 12:14).

72. దేవుని రాకడ సమీపముగా నున్నదని నేను నమ్ముచున్నాను. నిజముగా దానిని నమ్మినట్లు నేను జీవించవలెను. (మత్తయి 24:44; 10:37,38; లూకా 12:35-37; 2పేతురు 3:13,14).

## దేవుడు నాకు ఏరీతిగా సహాయము చేయును

73. దేవుని సంతోషపరచుటకు చేయు ప్రయత్నములతో నేనెప్పుడు తృప్తి పడకూడదు ఎందుకనగా నేను చాలా బలహీనుడను కాని అది సమ్మతించుటకు ఇష్టపడను (1కొరింథీ 10:12; రోమా 5:12; 7:18-25).

74. నేను చేయు ప్రతి పనిలో నన్ను బలపరచుమని తరచుగా దేవుని అడగవలెను. దాని ద్వార నన్ను నేను చక్క దిద్దుకొనగలను. ఎవరైతే సహాయము కొరకు అడిగెదరో వారికి గొప్పగా అనుగ్రహింపబడును. (ఫిలిప్పీ 4:6,13; యాకోబు 1:5,6; 2కొరింథీ 12:9; ఎఫెసీ 3:16).

75. నేను బలహీనుడనై ఘోరపాపమును చేసినను నిరాశచెంది ప్రయత్నమును విరమించుకొనకూడదు. నిజముగా చేసిన పాపమునకు చింతించిన యెడల, ముందు జీవితములో మంచిగా నడువ నిశ్చయించుకొనిన యెడల దేవుడు నన్ను మన్నించి తన సహాయమును అనుగ్రహించి నాకు తరుణము నిచ్చును. (లూకా 15:11-32; 2కొరింథీ 7:10; 1యోహాను 1:9).